




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 10-09-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 02 పేజీలు : 8 వెల : 1 రూపాయి







# కౌలు రైతుల రుణాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- కోవిడ్ సమయంలో ప్రభుత్వానికి బ్యాంకుల సహకారం మరువలేనిది
- కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్థిక వ్యవస్థ మందగమనం కొనసాగింది
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన క్యాంప్ కార్యాలయంలో 216వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఎస్‌ఎల్‌బీసీతీ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. "కోవిడ్‌లాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న బ్యాంకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గడచిన 20 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా 2019-20లో దేశంలో పన్నుల ఆదాయం మొత్తం 3.38శాతం తగ్గింది. మరుసటి ఏడాది అంటే 2020-21లో కూడా కోవిడ్ విస్తరణను అడ్డుకోవడానికి లాక్‌డౌన్, ఇతరత్రా ఆంక్షల కారణంగా ఆర్థిక వ్యవస్థ మందగమనం కొనసాగింది" అన్నారు.

"దేశ జీడీపీ వృద్ధిరేటు 7.25శాతం మేర పడిపోయింది. మొదటి త్రైమాసికంలో అయితే 24.43 శాతం మేర జీడీపీ వృద్ధిరేటు పడిపోయింది. ఈ క్లిష్ట సమయంలో బ్యాంకర్ల సహకారం కారణంగా దేశంతో పోలిస్తే ఏపీ సమర్థవంతమైన పనితీరు చూపిందనే చెప్పొచ్చు. 2020-21లో దేశ జీడీపీ 7.25 శాతం మేర తగ్గితే ఏపీలో 2.58 శాతానికి పరిమితమైంది. ఇందులో కీలక పాత్ర పోషించిన బ్యాంకర్లను అభినందిస్తున్నాను" అన్నారు. "గతేడాది ఇదే పీరియడ్‌తో పోలిస్తే టర్మ్ రుణాలు రూ. 3,237 కోట్లు తక్కువగా నమోదయ్యాయని.. వ్యవసాయరంగానికి 1.32 శాతం తక్కువగా రుణ పంపిణీ ఉన్నట్టు గణాంకాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో పంట రుణాలు 10.49 శాతం అధికంగా ఇచ్చినట్టు కనిపించడం సంతోషదాయకం' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**కౌలు రైతుల రుణాలపై ప్రత్యేక దృష్టి**

"కౌలు రైతులకు రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బ్యాంకర్లను కోరుతున్నాను. ఇప్పటివరకూ 4,91,330 క్రాప్ కల్టివేటర్ రైట్‌కార్డ్స్ (సీసీఆర్‌సీ)లను

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 1,439 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,439 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా,14 మంది కరోనా బారిన పడి మృతి చెందారు. గత 24 గంటల్లో వైరస్ నుంచి 1,311 మంది బాధితులు కోలుకోగా.. ఇప్పటివరకు 19,97,454 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. రాష్ట్రంలో కరోనా

తరువాయి 2లో..






### కోవిడ్ థర్డ్‌వేవ్ ఎదుర్కొనేందుకు అత్యవసర వైద్య పరికరాలు

## కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వం

- సంక్షోభం లోనూ సంక్షేమం వీడని ఏకైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
- సీజనల్ వ్యాధులనూ ఆరోగ్యశ్రీలో చేర్చి పేదవాడికి అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : కోవిడ్ థర్డ్ వేవ్ ను సమర్థవంతంగా ఏదుర్కోనేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని చిన్నారుల ఆరోగ్యంపై అత్యంత అప్రమత్తతో యుద్ధ ప్రాతిపదికన ముందు జాగ్రతత్త చర్యలు చేపడుతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. కోవిడ్ థర్డ్ వేవ్ దృష్ట్యా అత్యవసర వైద్యపరికరాలు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డారులు కూడా ఇచ్చిందని తెలిపారు. 300 నియోనేటల్ వెంటలేటర్లు, 50 హైపో వెంటిలేటర్లు, 600 ఇన్ ఫ్యూజన్ పంపులతో పాటు 1600 రోగి పర్యవేక్షణా యంత్రాలు కొనుగోలు చేస్తుందని అన్నారు. సంక్షోభ సమయంలోనూ

తరువాయి 2లో..

### చెల్లెకు న్యాయం చేయలేని సీఎం

## రాష్ట్రానికి ఏం చేస్తారు?

**తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



ఉండవల్లి: సొంత చెల్లెకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రానికి ఏం చేస్తారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. విజయవాడ వచ్చిన నారా లోకేశ్‌కు నోటీసులు ఇచ్చి ఉండవల్లిలోని నివాసానికి పోలీసులు తరలించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడం, విజయవాడ

తరువాయి 2లో..






# జిల్లాలో ల్యాండ్ ఎక్విజేషన్ వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం : జిల్లాలో ల్యాండ్ ఎక్వీజెషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఎ.పి.ఐ.ఐ.సి, ఆర్.అండ్.ఆర్, ఎన్.హెచ్.16, ఎన్.ఎ.ఓ.బి, పాడేరు గ్రీన్ కారిడార్, కే.ఆర్.ఆర్.సి, ఎఫ్.ఎస్.ఓ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత, రోడ్లు అభివృద్ధి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దీరకాలంగా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్.హెచ్-16కు సంబందించి షీలానగర్ నుండి సబ్బవరం పోర్టు కనెక్టివిటీ రోడ్డు, ఆనందపురం, పెందుర్తి, అనకాపల్లి రోడ్ల నిర్మాణాల పనులలో పురోగతి ఉండాలన్నారు. కంటకపల్లి - సబ్బవరం, రాయిపూర్- విశాఖపట్నం ఎక్సప్రెస్ హైవే ల్యాండ్ ఎక్విజేషన్ ను త్వరితగతిన చేయాలన్నారు. పాడేరు నుండి అరకు గ్రీన్ కారిడార్ కు భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. ఎ.పి.ఐ.ఐ.సి విశాఖపట్నం, ఎన్ ఎ ఒ బి నక్కపల్లి , యలమంచిలి పట్టా భూములకు పేమెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. భీమిలి మండలం బొడమెట్టపాలెం, తుని - అనకాపల్లి టోల్ ప్లాజాకు సంబందించి భూ సేకరణ పనులను త్వరగా చేయాలన్నారు. జిల్లా

తరువాయి 2లో..

# శిశు సంరక్షణ కేంద్రంను ప్రారంభించిన నగర మేయర్





విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగుల శిశువులను సంరక్షించేందుకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో శిశు సంరక్షణా కేంద్రంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ, ప్రసూతి చట్టం 2017 సెక్షన్ 11 ఎ, 50 ఉద్యోగులతో ఉన్న సంస్థలో ఉద్యోగుల శిశువులను ఆఫీసు పనిచేయు సమయాలలో జాగ్రత్తగా చూడాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, జివిఎంసి అన్ని సదుపాయాలు, పరిశుభ్రత, పూర్తి బద్రతా వాతావరణంలో శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. మహిళా ఉద్యోగులు తమ ప్రసూతి సెలవులు పూర్తి అయిన తరువాత నెలలు వయసున్న శిశువులను ఇంటి వద్ద ఉంచి కార్యాలయంలో ఏకాగ్రతతో పనిచేయలేక పోతున్నారని, అందుకు గాను జివిఎంసి కార్యాలయంలో శిశు సంరక్షణా కేంద్రం ప్రారంభించడమైనదని, చిన్న పిల్లలున్న తల్లులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస రావు, ప్రాజెక్ట్ అఫీసర్ (బాల్యం) ఎస్.టి.వి. రత్న కుమార్, కార్పొరేటర్ అంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు మొహమ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకున్నే పూజిద్దాం

## ట్రాఫిక్ సిఐ టి.విజయ్ కుమార్



మధురవాడ : మట్టి వినాయకుణ్ణి పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పీఎంపాలెం ట్రాఫిక్ సిఐ టి.విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం హ్యాండ్స్ ట్టు హెల్ప్ ఆధ్వర్యంలో గాయత్రి విద్యాపరిషత్ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై సుమారు 800 మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతితో సహజీవనం చేస్తూ ముందుకు సాగితేనే మానవ మనుగడకు సార్థకత ఉంటుందని,అందుకే మట్టి గణపతులనే ప్రతిష్టించాలని కోరారు. ఈ సందర్భంగా హ్యాండ్ ట్టు హెల్ప్ సభ్యులను,గాయత్రీ కాలేజీ విద్యార్థులను సీఐ అభినందించారు. అనంతరం హ్యాండ్స్ ట్టు హెల్ప్ అధ్యక్షులు పిళ్లా వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు పర్యవరణా పరిక్షించుకునే విధంగా పండగలు జరుపుకోవాలని అందుకు అనుగుణంగా మట్టి వినాయకుల్ని పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిళ్లా విజయ్ కుమార్, బైపల్లి వరప్రసాద్, సత్యాల కార్తీక్, వాండ్రాసి వినోద్, శెన్న వినయ్, పోతన కిరోద్, వీరుకొండ వెంకట జగదీష్ బలగం మధు మహేష్, నన్నపనేని జె.ఎన్ కోటేశ్వరరావు, పాండ్రంకి యోగేశ్వర్రావు, పోతిన వెంకటేష్, పిళ్లా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ లో పృథ్వీరాజ్ కి బంగారు పతకం

**- అభినందనలు తెలిపిన కెఎన్ఆర్**



గాజువాక : జాతీయ స్థాయి ప్రొఫెషనల్ కిక్ భాక్సింగ్ లో విశాఖ జిల్లా కి చెందిన పృథ్వీ రాజ్ కి బంగారు పతకం లబించింది. పృథ్వీ ని కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు గురువారం సాలువాతో సత్కరించి అబినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు కలకత్తాలో జరిగిన జాతీయ స్థాయి ప్రొపెషనల్ కిక్ భాక్సింగ్ పోటీలకు మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన పృధ్వీ రాజ్ గెలుపొంది బెల్టు సాదించారని అన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ ఆనందబాలు శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడుని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి..



ములగాడ: మట్టి వినాయకుడుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని దివంగత కార్పొరేటర్ దాడి సూర్యకుమారి కుమార్తె కొణతాల సుధ అన్నారు. గురువారం 61వ వార్డు పరిధిలో గల పలు ప్రాంతాలలో ఆమె భక్తులకు వినాయకుని ప్రతిమలను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగి అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని దానికి తోడు కరోనా, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతకర వ్యాధులతో ప్రజలంతా తీవ్ర అనారోగ్య పాలవుతున్నారన్నారు. ఈ తరుణంలో పర్యావరణానికి ప్రతీ ఒక్కరూ పెద్దపీఠ వేసి తమతమ గృహాలలో చెట్లని నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, దివంగత కార్పొరేటర్ దాడి సూర్యకుమారి భర్త దాడి (డిపో) సత్యనారాయణ, పిల్లా కన్నబాబు, మూగి సూర్యనారాయణ, ఇసుక రెడ్డి, కేవీ రమణ, నూనెల వెంకటరమణ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపైనా ఉంది



కంచరపాలెం : పర్యావరణాన్ని కాపాడుకునే బాద్యత అందరిపై ఉందని జీవీఎంసీ 53 వ కార్పొరేటర్ బర్కత్ అలీ పెర్కొన్నారు. ఈమేరకు వైసీపీ నాయకురాలు మాజీ అగ్రికల్చర్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ రామ లక్ష్మీ ఆధ్వర్యంలో వైసీపీ వార్డు కార్యలయం ప్రాంగణంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలు పూజ సామగ్రి పంపిణీ చేసారు . కార్యక్రమంలో ముక్య అతిధిగా హజరైన బర్కత్ అలీ స్థానిక ప్రజలకు వినాయక ప్రతిమలు పంపిణీ చేసారు. కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నగర సహయక కార్యదర్శి నాజిమ్ అబ్బాస్ , ఉత్తర నియోజక వర్గం వాణిజ్య విభాగం అద్యక్షులు ఈదుల రామరావు , మైనారిటీ నాయకులు షేక్ .బాబ్జి , సదరం జ్ఞానేష్ ఎల్ .ఎన్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ అరెస్ట్



మధురవాడ : మరణాయదలు కలిగి సంచరిస్తున్న రౌడీ షీటర్ని గురువారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించిన ఘటన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసికుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం రాత్రి సుమారు 7 గంటల సమయం లో అనుమాస్పదంగా మధురవాడ స్వతంత్రనగర్ పార్క్ సమీపంలో ఆయుధాలు కలిగి సంచరిస్తున్న రౌడీ షీటర్ కరకాని గణేష్ (24 ) అదుపులోకి తీసుకొని వాని వద్ద నుండి ఒక కత్తి (తల్వార్) మరియు ఒక చిన్న గొడ్డలిని స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు సిఐ రవి కుమార్ తెలిపారు. అలాగే పి.ఎం.పాలెం పోలిస్ స్టేషన్ పరిదిలొ ఎవరైనా మారణాయుధాలు కలిగి సంచరిస్తూ, ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు ఎట్టి విఘాతం కలిగించిన యెడల, సదరు వ్యక్తులపై కఠినంగా చర్యలు తీకుంటామని హెచ్చరించారు.

# లారీ ఢీ కొని వ్యక్తి మృతి





కంచరపాలెం : లారీ డీ కుని వ్యక్తి మృతి చెందిన ఘటన బిర్లా కూడలి జాతీయ రహదారి వద్ద గురువారం చోటు చేసుకుంది . ఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . మురళీ నగర్ ప్రాంతానికి చెందిన వేముల మణికంఠ శ్రీనివాస్ ప్రమోద్ కుమార్ ( 31 ) గురువారం తన ఇంటివద్ద నుండి ద్విచక్ర వహనంపై బిర్లా కూడలి సేవా మార్గం మీదుగా జాతీయ రహదారి వస్తున్న క్రమంలో ఎన్ .ఏడీ నుండి తాటిచెట్ల పాలెం వైపుగా వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని డీ కుంది ఈక్రమంలో ప్రమోద్ కుమార్ కుడివైపు పడిపొవడంతో లారీ అతడి నడుము భాగంపైకి దూసుకు పొయింది . విశయం తెలుసుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసు లు ఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరిలించారు . అయితే అతడు మార్గ మద్యలో మృతి చెందినట్లు పోలీసు లు గుర్తించారు . మృత దేహన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజి .హెచ్ కు తగరలించి కేసు దర్యాప్తు చేపట్టారు .

మొదటి పేజీ తరువాయి

# కౌలు రైతుల రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఇచ్చాం. వీరికి సీసీఆర్‌సీ కార్డులను ఇవ్వడమే కాదు, ఆ డేటాను ఈ-క్రాపింగ్‌లో పొందుపరిచాం. వీరంతా నిజంగా పంటను సాగుచేస్తున్న రైతులు. వీరి విషయంలో బ్యాంకర్లు ముందుకు వచ్చి, వారికి రుణాలు ఇవ్వాలి'' అని సీఎం జగన్ సూచించారు.

**ఆర్బీకేలు- విత్తనం నుంచి విక్రయం వరకూ...**

''రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించాం. విత్తనం నుంచి పంట విక్రయం దాకా రైతులను ఇవి ముందుండి నడిపిస్తాయి. ఆర్బీకేల్లోనే ఈ -క్రాపింగ్ కూడా చేస్తున్నాం. సాగు చేస్తున్న కమతం వద్దే రైతును నిలబెట్టి ఫొటో తీసి, జియో ట్యాగింగ్‌చేసి మరీ ఈ- క్రాపింగ్ చేస్తున్నాం. పంటను సాగుచేస్తున్న రైతుకు డిజిటల్ రశీదే కాదు, భౌతిక రశీదు కూడా ఇస్తున్నాం'' అని సీఎం జగన్ తెలిపారు.

**ఆర్బీకేలు-బ్యాంకింగ్ కరస్పాండెంట్లు**

''ఇప్పటికే బ్యాంకర్లు 9,160 ఆర్బీకేలను మ్యాపింగ్ చేసి అక్కడ బ్యాంకింగ్ కరస్పాండెంట్లను పెట్టాలని నిర్ణయించడమే కాక.. ఇప్పటికే 6,538 కరస్పాండెంట్లను పెట్టడం ప్రశంసనీయం. ఆ బ్యాంకింగ్ కరస్పాండెంట్ ఆర్బీకేను వినియోగించాలి.. అలాగే బ్యాంకింగ్ కరస్పాండెంట్ సేవలు ఆర్బీకే వినియోగించుకోవాలి. ఈ-క్రాపింగ్ ప్రక్రియలో బ్యాంకింగ్ కరస్పాండెంట్ భాగం కావాలి'' అన్నారు.

''బ్యాంకింగ్ విషయంలో వైయస్సార్ జిల్లాలో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తిచేశామని చెప్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో డిజిటలైజేషన్ అంటే గ్రామాల్లోని ఆర్బీకేల్లో ఉన్న బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెంట్లు.. బ్యాంకులుగా మారినప్పుడే డిజిటలైజేషన్ దిశగా గొప్ప అడుగు వేసినట్టు. వ్యవసాయానికి సంబంధించి రుణాలు ఇవ్వడం, ఈ- క్రాపింగ్ ద్వారా వారికి రుణాలు ఇవ్వడం.. ఇవన్నీ ఆర్బీకేల్లోని బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా చేయాలి. సంపూర్ణ డిజిటలైజేషన్‌కు ప్రతిరూపాలుగా ఆర్బీకేలను బ్యాంకర్లు తీర్చిదిద్దాలి'' అని సీఎం జగన్ కోరారు.

**31 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు**

దేశంలో ఎక్కడా లేని విధంగా 31 లక్షల మంది మహిళలకు ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్‌చేసి ఇచ్చాం. ఇప్పటికే 10 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యింది. మొదటి విడతలో 15 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం చేస్తున్నాం. ఒక్కో లబ్ధిదారునికి కనీసంగా రూ.4-5లక్షల ఆస్తిని సమకూరుస్తున్నాం. ఇంటి నిర్మాణంకోసం కనీసం ఒక్కొక్కరికి రూ.35వేల రుణం ఇచ్చే దిశగా బ్యాంకులు అడుగులు ముందుకేయాలి. దీనివల్ల ఇళ్ల నిర్మాణంలో వారికి తగిన తోడ్పాటు లభిస్తుంది. బ్యాంకులు 3 శాతం వడ్డీకి ఇస్తే, మిగిలిన వడ్డీని ప్రభుత్వం భరిస్తుంది. దీనిపై బ్యాంకులు చురుగ్గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను'' అన్నారు.

### కోవిడ్ థర్డ్ వేవ్ ఎదుర్కొనేందుకు అత్యవసర వైద్య పరికారాలు

# కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వం

సంక్షేమం అందిస్తున్న ఏకైన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అని విజయసాయి రెడ్డి అన్నారు. మరో ట్వీట్ లో సంక్షేమ విషయమై ప్రస్తావిస్తూ కరోనా ప్రభావంతో ప్రభుత్వానికి రాబడులు బారీగా తగ్గినా పేదప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఏకైన లక్ష్యంతో సంక్షేమ క్యాలెండర్ అమలులో రాజీపడడం లేదని తెలిపారు.సంక్షేమ కార్యక్రమాలు అమలుతో పాటు కోవిడ్ మహమ్మారిని కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సైతం కార్పోరేట్ వైద్యం నినాదంతో కొనసాగుతున్న ఆరోగ్యశ్రీ పథకంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా వ్యాధులతో పాటు విష జ్వరాలను కూడా చేర్చినట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. విషజ్వరాలు ప్రభలుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలకు ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు.

# చెల్లెకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రానికి ఏం చేస్తారు?

కనకదుర్గ వారధి వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం, కొవిడ్ నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలకు సంబంధించి నోటీసు జారీ చేసినట్టు కృష్ణలంక పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ... జగన్ పాలనలో సొంతింట్లో కూడా మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ''దిశ చట్టం కింద 21 రోజుల్లో నిందితులకు శిక్ష పడేలా చూస్తామన్నారు.. కానీ, 21 నెలలైనా నేరస్థులకు శిక్షపడట్లేదు. తాడేపల్లి, పులివెందుల సహా ఎక్కడా మహిళలకు భద్రత లేదు. ఫిర్యాదు చేసేందుకు వెళ్తోన్న మహిళలపై పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. జగన్ నివాసం సమీపంలో మహిళలపై ఎన్నో ఘోరాలు జరిగాయి. నరసరావుపేటలో అనూష కుటుంబాన్ని పరామర్శించేందుకు నేను వెళ్తంటే అంత భయమెందుకు? అని లోకేశ్ ప్రశ్నించారు.

# జిల్లాలో ల్యాండ్ ఎక్విజేషన్ వేగవంతంగా పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ భూముల రీ సర్వేలో భాగంగా డివిజన్లలో డ్రోన్ ల ద్వారా గ్రౌండింగ్ పూర్తియి వ్యాలిడేషన్ కూడా అయ్యిందని, పాడేరులో కొంత పెండింగ్ లో ఉందని కలెక్టర్ కు తెలిపారు. వాటికి సంబందించి రెవెన్యూ రిజిష్టర్లు తయారౌతున్నాయని తెలిపారు. అన్ని గ్రామాలలో సర్వే పనులను శీఘ్రగతిన చేయ్యాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ. పెంచల కిశోర్, ఎన్.హెచ్ -16 , ఎ.పి.ఐ.ఐ.సి., ఎన్ ఎ.ఓ.బి, కె.ఆర్.ఆర్.సి, ఎఫ్.ఎస్.ఓ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు తదితర అధికారులు హాజరైయారు.

# ఏపీలో కొత్తగా 1,439 కరోనా కేసులు

కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 13,964కు చేరింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 2,71,61,870 శాంపిల్స్‌ను పరీక్షించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గురువారం రోజున హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

# మానవత్వం చాటుకున్న గాజువాక ట్రాఫిక్ సిఐ ప్రసాద్



గాజువాక రూరల్ : వచ్చేమా ఉద్యోగం చేసామా అనే ఈ రోజులలో ప్రజల ప్రాణాలను రక్షించే దిశగా అడుగులు వేసారు గాజువాక ట్రాఫిక్ సిఐ బీ.ఎం.డీ ప్రసాద్. వివరాల్లోకి వెళితే.. ఆటోనగర్ కూడలీ వద్ద భారీ గుంత పడింది దీన్ని కారణంగా తరుచు రోడ్డు ప్రమాదాలు జరగడం, పదుల సంఖ్యలలో వాహనదారులు ప్రాణాలు కోల్పోడం లాంటి సంఘటనాలు ఆయన మనస్సుని కల్చివేసింది. ప్రభుత్వం, రోడ్డులు భవనాలు శాఖ, జివిఎంసి వారు చేయవలసిన పనిని ఆయనే సొంతంగా స్వీయ నిధులతో ఖర్చు చేసి రోడ్డును గాజువాక ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి బాగు చేసారు ఇప్పటికే గాజువాక ప్రాంతంలో బాగా పెరిగిపోయిన ట్రాఫిక్ నియంత్రించడంలో మంచి ఫలితాలు సాధించిన గాజువాక ట్రాఫిక్ సిఐ, ఇప్పుడు ప్రమాదకరమైన గుంతను పూడ్చి తన మంచితనం చాటుకున్నారు .



# మట్టి గణపతిని పూజించండి

**- పర్యావరణాన్ని రక్షించండి**
**- బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము**

సబ్బవరం: మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండని %దీజ% సెల్ అధ్యక్షులు కొటాన రాము పేర్కొన్నారు మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలిలో జాగృతి సంస్థ ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొన్నారు ఆయన చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించడం పర్యావరణాన్ని రక్షించండి అని అన్నారు రంగులతో తయారు చేసిన గణపతిని పూజించడం వలన కాలుష్యం పెరుగుతుందన్నారు. అందువలన మట్టి గణపతినే పూజించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో కాలుష్య రహిత

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



విశాఖపట్నం : 35వ వార్డ్ లో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మన ఉత్తరాంధ్ర అభివృద్ధి సారథి పెద్దలు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశీస్సులు తో గౌరవనీయులైన జివియంసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆదేశాల తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆరోగ్యం కోసం కాలుష్య రహిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా 35వ వార్డు వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు హాజరయ్యారు.

ఆయన చేతులు మీదుగా పర్యావరణ రక్షణ కోసం కాలుష్య నియంత్రణ కోసం గొప్ప కార్యక్రమం కాలుష్య రహిత మట్టి వినాయక విగ్రహాలను ప్రజలు కి ఉచితంగా అందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ రాబోయే భవిష్యత్తు తరాల కోసం ఆలోచించి మన సీఎం కాలుష్యం లేకుండా ఉండే మట్టి వినాయక విగ్రహాలను అందుబాటు లో తీసుకువచ్చారు అని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మట్టి వినాయక విగ్రహాలను తీసుకోవాలని పూజించవలెను అని మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు చెప్పారు. అలాగే మన 35వ వార్డు లో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కార్పొరేటర్ కార్యాలయం లో ఈ కార్యక్రమం ఘనంగా ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్య కర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైయస్.జగన్ మోహన్ రెడ్డికి మన ఉత్తరాంధ్ర అభివృద్ధి సారథి పెద్దలు రాజ్య సభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి కి, మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావుకి వార్డు మహిళలు, పిల్లలు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పరవాడలో మట్టి వినాయకులు పంపిణీ

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు బండారు హాజరు**



పరవాడ : పరవాడ గ్రామం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక టీడీపి నాయకుడు పైల చిన అక్కునాయుడు,చుక్క వెంకటరావు ఆర్థిక సహాయంతో గురువారం రామాలయం వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపీణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధి గా మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి పాల్గొని ఆయన చేతులు మీదగా పంపిణీ చేసారు... అనంతరము పైలచిన అక్కు నాయుడు, చుక్క వెంకటరావు సేవలును కొనియాడారు. ఈ కార్య క్రమం లో మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, పైలా సన్యాసి రావు మాస్టారు, పైలా రామ చంద్రరావు, ఇందల కొండలరావు, బొండా తాతారావు,పైలా బుజ్జి ,పైల కృష్ణ, సతీష్, పైల వెంకట్రావు, గణపర్తి ఈశ్వర రావు, తేలు చలపతిరావు, మేడి శెట్టి బాలాజి, గొర్లి శ్రీనివాస్ వెన్నెల పాలెం గ్రామ నాయకులు మారునాయుడు, అభినయ్, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలతో..

# పర్యావరణానికి ఎంతో మేలు

**- ప్రముఖ సంఘ సేవకులు, వైసిపి నాయకులు డాక్టర్ రమణ మూర్తి..**
**- ప్రతీ ఇంటిలో మట్టి గణపతినే పూజించాలి అని విజ్ఞప్తి చేశారు..**
**- వివేకానంద సంస్థలో.. మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ**



విశాఖపట్నం : మట్టి గణపతి విగ్రహానికి పూజ చేస్తే.. ఆ గణేశుని అనుగ్రహంతో పాటు పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని..ప్రముఖ సంఘసేవకులు వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ రమణ మూర్తి స్పష్టం చేశారు. డాక్టర్ రమణ మూర్తి గారి సహకారంతో.. వివేకానంద సంస్థలో.. మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా డాక్టర్ రమణ మూర్తి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ రవీంద్ర భరత్, రోటరీ క్లబ్ చైర్మన్ జి.ఎస్. రాజు తదితర పెద్దలు చేతులమీదుగా వివేకానంద అనాథ ఆశ్రమంలో ఆశ్రయం పొందు తున్న వృద్ధులకు దుప్పట్లు చీరలు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం వివేకానంద సంస్థలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి.. రోటరీ క్లబ్ చైర్మన్ జి.ఎస్.రాజు రూ.5 వేలు విరాళంగా అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



గాజువాక : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని గాజువాక బీజేపీ కన్వినర్ కర్ణంరెడ్డి నర్సింగ రావు అన్నారు. గాజువాక లో భక్తులకు 900 మట్టి గణపతి విగ్రహాలను గురువారం పంపిణి చేసారు. ఈ సంధర్భంగా కర్ణంరెడ్డి నర్సింగ రావు మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ల పిలుపు మేరకు గాజువాక నియోజకవర్గంలో పాతగాజువాక పెదగంట్యాడ మింది, కూర్మన్నపాలెం టౌన్షిప్ ప్రాంతాలలో 900 భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపు నిచ్చారు. పండగలు గణపతి పూజ తో తొలి పండగ మొదలవుతుందని, ఈ వినాయక చవితి నుండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కరోనా నిబంధనలు పాటిస్తూ ప్రైవేటు ప్రాంతాలలో ఐదుగురు భక్తులు చొప్పున పూజలో పాల్గొనాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు బాట శ్రీను, బొండా యల్లాజీ రావు, గుటూరు శంకరావు, నాగేశ్వరరావు ముసలయ్య భువనేశ్వరి అప్పలరాజు, బొండా శ్రీదేవి రమాదేవి శ్రీరాంమూర్తి చందు రవికుమార్ నానాజీ రామస్వామి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ




భీమునిపట్నం : రాష్ట్ర మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు జీవి ఎంసి 2వ వార్డు పార్టీ కార్యాలయం లో వార్డు ఇంఛార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి మరియు వైఎస్ఆర్ - అవంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకచవితి సంద ర్భంగా గురువారం1000 వినాయ కుని మట్టి విగ్రహాలను భీమిలి ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్.చిరంజీవి చేతులు మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు చిల్ల భాస్కర్‌రెడ్డి, చిప్పాడ వెంకటేష్, చిల్ల సూరి నారాయణ రెడ్డి, పట్నాల రాము రెడ్డి, సరగడ నాగి రెడ్డి, నమ్మి లక్ష్మణ్, చెట్ల ఎల్లయ్య రెడ్డి, ,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్ల ప్రమీల, మొక్క సునీత ,దుర్రి రామయమ్మ, మద్ది లక్ష్మీ, జీరు పద్మ, వై ఎస్ ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా అప్పన్నను దర్శించుకున్న

## ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్





సింహాచలం : శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ దర్శించుకున్నారు ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి వేద ఆశీర్వాదం ప్రసాదాలను అందించారు. ఆలయంలోకి ప్రవేశించిన వెంటనే ధ్వజ స్తంభం గ్రిల్స్ తళతళా మెరుస్తున్నాయని కొత్తగా పెట్టారా అని ప్రశ్నించారు.

అమర్నాథ్. స్వామివారి దర్శనం అనంతరం కాశీ విశ్వేశ్వర ఆలయంలో పూజలు చేశారు.

# విఓఏల సమస్యలు పరిష్కరించాలి




అచ్యుతాపురం : వెలుగు విఓఏల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఓఏలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాల పరిమితి జీవోను రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించి, కనీస వేతనాలు అమలు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పోషకాహారం పంపిణీ**
**- అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోండి**
**- ఐటీడీఏలో నిర్వహించిన పోషకాహార వారోత్సవాల్లో పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి**





పాడేరు : అధిక పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని, ప్రతి ఒక్కరు వీలైనంత మేర పోషక విలువలున్నా ఆహారాన్ని తీసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి సూచించారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషకా హార విలువలు వాటి ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. విశాఖ మన్యంలో మాతాశిశు మరణాల లో అధిక శాతం పోషకాహార లోపం తోనే సంభవిస్తున్నాయని గుర్తించి వీటిని అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో కన్నా మిన్నగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు పోషకాహార విలువ లున్నా ఆహారాన్ని సరఫరా చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

అనంతరం ఐసిడిఎస్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు పలు రకాల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, ఐటీడీఏ పీవో ఆర్. గోపాలకృష్ణ, ఏడీఎంహెచ్ఓ డాక్టర్ లీలాప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీఓ లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మనో నిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐశ్వైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.

### మధురవాడలో ఆర్.ఎస్.ఎ స్వతంత్రనగర్ యూత్ ఆధ్వర్యంలో

# మట్టివినాయక ప్రతిమలు పంపిణీ..



మధురవాడ: జీవీఎంసీ 5 ,7వార్డ్ ల పరిధి మధురవాడ స్వతంత్రనగర్ లో ఆర్.ఎస్.ఎ స్వతంత్రనగర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వి.సత్యనారాయణ ఆర్థిక సౌజన్యంతో వినాయక చవితి సందర్భంగా మట్టివినాయక ప్రతిమలుపంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైదాధికారిని డాక్టర్ దీపికా, మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా శ్రీధర్ హాజరై వారిచేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ దీపికా మాట్లాడుతూ దేవతలలో ఆదిగురువు అయిన వినాయకుని పూజించడం హిందువుల సాంప్రదాయమని అన్నారు. అలాగే మట్టి ప్రతిమలకు పూజలు చేయడం ద్వారా కాలుష్య నివారణ జరుగుతుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధులు అరికట్టగలమని అన్నారు. ఆర్.ఎస్.ఎ స్వతంత్రనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను,లాక్ డౌన్ సమయంలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఇంతటి చక్కనిసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వతంత్ర నగర్ యూత్ అసోసియేషన్ ను అభినందించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా శ్రీధర్ మాట్లాడుతూ మనం జరుపుకునే పండగలలోఎంతో ముఖ్యమైనది వినయకచవితి అని,మనం ఏఒక్క శుభకార్యాలు చేసిన మొట్టమొదటిగా కొలిచి పూజలు చేసేది గణపతికేనన్నారు.

వినాయకచవితి పండగ వచ్చిందంటే వాడవాడల గణపతి మండపాలు ఏర్పటు చేసినవరాత్రులు ఎంతో ఘనంగా నిర్వహించు కునేవారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎ. అధ్యక్షుడు పోలిమాటి సునీల్ కుమార్, కార్యదర్శి అధికారుల కాళిదాసు, గౌ,అధ్యక్షులు జీలకర్రగణేష్, ఉపాధ్యక్షులు ఉగ్గిననాగరాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేల్లచిన్నా, సభ్యులు ఉప్పాడ అప్పలరెడ్డి, టీ.మురళి, అనిల్ కుమార్,వి. సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల ముగింపు




విశాఖపట్నం : 36 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సంయుక్తంగా ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మెనేజరు డాక్టర్ ఏ .తారకేశ్వర రావు ఆధ్వర్యంలో లో నేత్ర దాన పక్షోత్సవముల ముగింపు కార్యక్రమం (వెలడిక్టరీ ఫంక్షన్ ) లో భాగంగా గురువారం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల మీటింగ్ హల్ లో హాస్పటల్ సిబ్బందికి , వైద్య విద్యార్థులకు, రోగులకు వారి అటెండర్స్ కు నల్ల గుడ్డు దెబ్బ తిన్న వారికి నేత్ర దానం యొక్క ఆవశ్యకత ను మరియు నేత్ర దానం పై ప్రజలకు ఏ విధంగా అవగాహణ కల్పించాలి అని మొదలగు అనేక విషయాలను ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి సుధాకర్ వివరించటం జరిగింది. మరియు కర పత్రంల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ మరియు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఏ తారకేశ్వ ర రావు , అర్ ఏం ఓ డాక్టర్ పద్మావతి, డాక్టర్ ప్రేమలత, డాక్టర్ రమా భారతి, డాక్టర్ ఏం ఎస్ అర్ మూర్తి , హెల్త్ ఎడ్యుకేటర్ చాముండేశ్వరి, పారా మెడికల్ ఆప్తల్మిక్ ఆఫీసర్ సురేష్, ఐ డొనేషన్ కౌన్సిలర్ లు సుజాత, పూర్ణిమ లు పాల్గొన్నారు.

## నగరంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్ ...



విశాఖపట్నం : విశాఖ నగరంలో శుక్రవారం పోలీసు ల స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తునట్లు ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి జి.ఆదినారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు . ఈమేరకు 10 వ తేథి నుండి నగరంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై ప్రత్యేకమైన ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించనునట్లు తెలియజేసారు . ముక్యంగా అనధికారికంగా పోలీసు ప్రెస్ స్టిక్కర్లు కలిగి ఉన్న వాహనాలు , ప్రజ ప్రతినిధుల హొదాతో అనధికారికంగా స్టిక్కర్లు కలిగి ఉన్న వాహనాలు బీకర శబ్దాలతో హారన్ , నెంబర్ ప్లేట్ మార్పు మరియు డిజైన్ చేసిన నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న అతి కాంతివంతంమైన లైట్లు , వీధి విక్రేతలు అధిక ధ్వని పరికరాలు కలిగి ఉన్న వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు . అలాగే ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణికులను గుర్తించిన కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసారు . వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు లకు సహకరించాలని ఈసందర్భంగా ఆయన కోరారు .

### కవి సమయం

## 'గజీతగాడు'

బుల్లోడా!... బుల్లోడా!
బుల్కు... బుల్కు బుల్లోడా!
నీ భాగోతం చెప్పుతాను
వినరా... వినరా బుల్లోడా!
బుల్కు... బుల్కు బుడగలు వేస్తావు
నీ వయస్సు జోరు చూపిస్తావు
నా.. నీటి అట్టడుగు మట్టంలో కన్పించక
ఈదుతావు
నా.. నీటి తరంగాలపై కన్పించి ఈదుతావు
నాపై... ఎగిరి... ఎగిరి గెంతేసి
నా నీటి తుంపరులు వెదజల్లేటట్లు చేస్తావు
అలజడలు సృష్టిస్తావు... ॥బుల్లోడా॥
ఈవలి ఒడ్డు నుండి... ఆవలి ఒడ్డుకు
వస్తూ... పోతూ
అలసి... వలసి
నా నీటి ఎదపై చాపలా... శవంలా పరుంటావు...
॥బుల్లోడా॥
నా నీటిని కలుషితం చేస్తావు
దూరం... దూరం గుంటావు
సప్త సంద్రాలనైనా!.. ఈదాలని చూస్తావు
నీ వయస్సు పోరు... నీ వయస్సు జోరు
ఎన్నాళ్లు!... ఎన్నాళ్లు!
ఎన్ని వసంతాలైనా!... అలానే ఉండాలనుకుంటావు
కన్పించె చెఱువులు-బావులు
నదులు-సాగరాలు నీకు చాలవు
సంద్రపు సానితో సాంగత్యం ఎంతవరకో! తగునో!
తెలుసుకో! ...॥బుల్లోడా॥

... కవితా రచన
ఎల్. సిద్ధూ

# పంచాంగం

మాసం : బాధ్రపదం; తిథి : చవితి రా.12.26; చిత్ర సా.4.12; వ.రా.9.28ల 10.58.

శుక్రవారం 10-09-2021

**మేషం** : బంధుమిత్రులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. కొన్ని పాత వ్యవహారాలు చక్కబడతాయి. ఇతరుల వ్యవహారాలలో మౌనం పాటించడం మంచిది. దైవ కార్యక్రమాలను వాయిదా వేయకండి. ప్రయాణాలలో ఇబ్బందులు తప్పవు. **వృషభం** : వ్యాపార వ్యవహారాలలో దక్షత చూపుతారు. స్త్రీలు పట్టుదలతో సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకుంటారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రాజకీయ నాయకులకు విదేశీ పర్యటనలు అనుకూలం. **మిథునం** : ప్రయాణాలలో పోగొట్టుకున్న వస్తువులు తిరిగి దక్కుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. మిత్రుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. వైద్యులు విశ్రాంతి పొందుతారు. కుటుంబ సమస్యలను పట్టించుకోకుండా ఇతరులకు సహాయం చేస్తారు. **కర్కాటకం** : చిరు వ్యాపారులకు లాభదాయకం. స్త్రీలకు పనివారలతో ఇబ్బందులు తప్పవు. కోళ్ళు, గొఱ్ఱెలు, మత్స్య వ్యాపారస్తులకు ఆందోళన చికాకులు తప్పవు. మీ సృజనాత్మక శక్తికి, మీ తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అభివృద్ధి ఉంటుంది. **సింహం** : సామూహిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ముఖ్యమైన సాంప్రదాయాలు పాటిస్తారు. ఆత్మీయులకు మీ సమస్యలు చెప్పుకోవడం వల్ల ప్రయోజనం ఉంది. **కన్య** : ఆర్థిక విషయాలలో ఒక అడుగు ముందుకు వేస్తారు. నూనె, ఎండుమిర్చి, పసుపు, దనియాలు, బెల్లం, శెనగ వ్యాపారస్తులకు స్టాకిస్టులకు అనుకూలమైన కాలం. సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఆసక్తికరమైన విషయాలు చర్చిస్తారు. నిర్మాణ పథకాలలో సంతృప్తి కానవస్తుంది. **తుల** : నూతన వ్యాపారాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. బంధువుల రాకతో సందడి కానవస్తుంది. కోళ్ళు, గొఱ్ఱె, మత్స్య వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటాయి. ప్రేమికులకు కొత్తకొత్త ఆలోచనలు వస్తాయి. రావలసిన బకాయిలు వాయిదా పడుట వలన ఆందోళనకు గురవుతారు. **వృశ్చికం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. మీ కుటుంబీకులకు ప్రతి విషయం తెలియజేయటం మంచిది. కార్య సాధనలో ఆత్మవిశ్వాసం, మొండి ధైర్యంతో ముందుకు సాగండి. **ధనుస్సు** : బంధువుల రాకతో ఖర్చులు అధికమవుతాయి. వృత్తి వ్యాపారాల్లో అభివృద్ధి సాధించగలుగుతారు. మీ శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకం. కాంట్రాక్టర్లకు చేపట్టిన పనులలో ఏకాగ్రత ముఖ్యం. స్త్రీలకు ఆహార వ్యవహారాలలో ఏకాగ్రత వహించండి. **మకరం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా సాగుతాయి. విజ్ఞతాయుతంగా వ్యవహరించి మీ గౌరవాన్ని కాపాడుకోండి. గృహమునకు కావాలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. సోదరీ సోదరుల మధ్య సఖ్యత నెలకొంటుంది. **కుంభం** : ఉమ్మడి వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ఖర్చులు పెరిగినా ఆర్థిక స్థితిలో ఏమాత్రం లోటుండదు. రాజకీయాలలో ఊహించని అవరోధాలు తలెత్తిన నెమ్మదిగా సమసి పోతాయి. **మీనం** : స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తితో పాటు అవకాశం కలిసి వస్తుంది. వృత్తిరీత్యా ఆకస్మికంగా

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!


రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శనుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా

### సంకీర్తన

రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన,



ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం

## బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజిద్దామని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయిడు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో టి నాయుడు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయకులను బీజేపీ కన్వీనర్ రాజాన చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజాన రాజు, మేరుగు కాసుబాబు, పల్లి రాజాబాబు, యండిపల్లి రాజు, కె.సత్తిబాబు, బి.నాయుడి అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : మండలంలో మేజర్ పంచాయతీ లో భాగమైన ఆదిరెడ్డిపాలెం గ్రామంలో గురువారం పౌష్టికాహార వారోత్సవాలు జరిగాయి ఈ వారోత్స వాలకి బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం లేకుండా పిల్లల పెంపకం విషయం లో తగు జాగ్రత్తలు తల్లి దండ్రులు తీసుకోవాలన్నారు అంతే కాకుండా గర్భిణీ స్త్రీలు కూడా తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు అనంతరం కొటాన రాము చేతుల మీదుగా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు 50 మందికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. రేషన్, గుడ్లు, పాలు, గర్భిణీ స్త్రీలు జొన్నపిండి అటుకులు, బెల్లం ఎండి ఖర్జూరం, శనగ చెక్కీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొటాన కోటయ్య, బైలపూడి దేముడు అంగన్ వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లా అప్పారావు సేవలు అభినందనీయం

- సొంత నిధులతో రహదార్లకు మరమ్మత్తులు
- హర్షం వ్యక్తం చేసిన పంచాయితీ ప్రజలు



పరవాడ : లంకెలపాలెం నుండి పెదముషిడివాడ మీదగా సబ్బవరం వెళ్ళే రహదారి పూర్తిగా గుంతలు గుంతలుగా తయారు అయ్యింది. నిత్యం ఈరహదారి గుండా పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.పెదముషిడివాడ పంచాయితీ పరిధిలో గల రహదారిని మరమ్మత్తులు చేయడానికి పరవాడ మండలము పెద ముషిడవాడ పంచాయితీ సర్పంచ్ పల్లా నాగమణి కుమారుడు పల్లా అప్పారావు నడుంబిగించారు.తమ సొంతనిధులుతో రహదారికి తాత్కాళిక మరమ్మత్తులు చేసి శభాష్ అనిపించుకున్నారు. ఈయన చేసి సేవలు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సత్యదేవుడ్ని దర్శించిన మాడుగుల ఎమ్మెల్యే ముత్యాల నాయుడు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్యాల నాయుడు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ జమీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్ పర్వత.నరేష్, పెద్దింటి తలుపులయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు

## 1 కోటి16లక్షల 55 వేల ఆదాయం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో హుండీ ల లెక్కింపు కార్యక్రమం గురువారం ఆలయ ఈఓ విఎంవి సూర్యకళ ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు స్వామికి 15రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 16 లక్షల 55వేల 697రూపాయలు సమర్పించగా బంగారం 0.099.500 గ్రాములు వెండి 10కేజీ ల 545గ్రాములు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎరుక తెలుగు దినపత్రిక శ్రీ ప్లవ నామ సంవత్సర వినాయక చవితి పర్వదిన వేడుకలు సందర్భంగా ప్రజల సౌకర్యార్థం ముద్రించిన వినాయక చవితి వ్రత కల్పం పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించిన బ్రహ్మణ్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి,ఎరుక తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్ నారాయణ్. పోతుమహంతి, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జి.శ్రీనివాసరావు

# గురజాడ జయంతి సందర్భంగా

# పద్యాలు మరియు పాటల పోటీలు



విశాఖపట్నం : ఆసరా చారిటబుల్ సొసైటీ (ఏ. సి.ఎస్) సహకారంతో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (విసిసి) గురజాడ 159 వ జయంతి సందర్భంగా పద్యాలు మరియు పాటల పోటీలు నిర్వహిస్తున్నది. ప్రజానాట్యమండలి (పి.ఎన్. ఎం) పాటలు నేర్పిస్తుంది. నగరంలో విసిసి క్లబ్స్ లో కనీసం 1000 మంది కి నేర్పించి పోటీలలో పాల్గొనే విధంగా ప్లాన్ చేయడం జరిగింది. ఆసరా సెక్రటరీ ఎం. రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత తరణంలో "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అనే గురజాడ పాట ఆయన రచనలు నేటి తరం కి తెలియవసిన అవసరం ఎంతైనా వుంది. పాట నేర్చుకొని పాడడం ద్వారా ఆ భావాలు ,దేశభక్తి ,సమాజంలో అందరూ బాగుండాలి అందులో నేను వుండాలి అనే భావం పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క వుద్దేశ్యం. ఈ పోటీలు గురజాడ జయంతి సెప్టెంబర్ 21 న క్లబ్ స్థాయిలో ప్రారంభం అయి సెప్టెంబర్ 24, 25 జోన్ స్థాయిలో సెప్టెంబర్ 26 సిటీ స్థాయిలో జరుగుతాయి.

మూడు కేటగిరీలు జూనియర్లు 5 ,6, 7 తరగతులు, సీనియర్లు 8,9,10 తరగతులు, పెద్దలు ఇంటర్ ఆ పైన వారు పాల్గొంటారు. ఇతర వివరాలకు 9618127899, 9100550706 సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో...

పి.ఎన్.ఎం నాయకులు చంటి, విసిసి నుంచి గీతాంజలి, కీర్తన,లక్మన్,కౌశిక్, శ్రావ్య, భాగ్య, ప్రత్యూష, మహాలక్ష్మి, ఈశ్వరి, నిర్మల పాల్గొన్నారు.

# 144 కేజీల గంజాయి స్వాధీనం

పాడేరు : ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి 144 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పాడేరు ఎస్ఈబీ ఎస్సై ఫణీంద్రబాబు తెలిపారు. పెదబయలు మండలం రోగులపేట కూడలి వద్ద తనిఖీలు చేపడుతుండగా.. ముంచంగి పుట్టు మార్గం నుంచి వస్తున్న వాహన డ్రైవరు గమనించి రోడ్డు పక్కన వాహనం నిలిపి పరారయ్యారన్నారు. ముంచంగిపుట్టు మండలం బరాడా లక్ష్మిపురం గ్రామానికి చెందిన రేయ్యల కామేశ్వరరావు కూడా పారిపోతుండగా పట్టుకున్నామని చెప్పారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# నదిలోకి దూకి బాలిక ఆత్మహత్య

బుచ్చెయ్యపేట : ప్రేమ వ్యవహారంపై పెద్దలు మందలించడంతో మనస్తాపం చెందిన ఓ బాలిక నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన వడ్డాదిలో చోటుచేసుకుంది. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఆమె మృతదేహాన్ని నదిలో నుంచి బయటకి తీశారు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం...వడ్డాది గ్రామానికి చెందిన బాలిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తన మేనత్త దగ్గర ఉంటూ ఖాళీ సమయంలో ఆమె దుకాణంలోనే పని చేస్తుండేది. బంగారుమెట్ట గ్రామానికి చెందిన యువకుడు చోడే రాము (26) తరచూ దుకాణం దగ్గరికి వెళ్లి ఆమెతో మాట్లాడు తుండేవాడు. ఇలా ఇద్దరి మధ్య ఏడాది నుంచి ప్రేమ వ్యవహారం నడుస్తోంది.ద్దరికి పెళ్లి చేసేద్దామని యువకుడి కుటుంబ సభ్యులు మాట్లాడడానికి వెళ్లినా బాలిక కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. మనస్తాపం చెందిన వెంటనే పరిగెత్తుకుని వెళ్లి పెద్దేరు నదిలోకి దూకేసింది.


## ప్రకటన

నా క్లయింటు తాళ్లరేవు మండలం, చొల్లంగి గ్రామ డో.నెం.1-252/4రు కాపురస్తులు అయిన శ్రీ పులపకూర ముసలయ్య గారి కుమారుడు పులపకూర కొండబాబు గారు నాకిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామానికి చెందిన సర్వే నెం.7రులో గల భూమిని య.1.00 ట్లు రొంగాల చిన్న యర్రయ్య వగైరాలు మరియు య.0.50 సెంట్లు భూమి కొట్టేటి సత్యనారాయణ వగైరాల నుండి కొనుటకు నిర్ణయించుకొనియున్నందు వారితో లావాదేవిలు జరుపుటకు ముందుగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తులపై ఏమైనా లావాదేవిలు జరిగిన యెడల యీ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపు వారి తాలూకు అభ్యంతరములను యీ క్రింది తెలియజేసిన చిరునామాలో వ్రాతపూర్వకంగా తెలియపరచు కొనవలెను. లేనియెడల సదరు ఆస్థిపై ఎట్టి అభ్యంతరములు లావాదేవీలు లేవని భావించి, సదరు ఆస్తిపై నా క్లయింటు జరిపించు క్రయ విక్రయ, ఋణ లావాదేవీల నిమిత్తము దరిమిలా ఏ విధమైన అభ్యంతరాలు వచ్చిన యెడల సదరు క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవు. మరియు అట్టివి చెల్లనేరవని ఇందుమూలముగా యావన్మందికి యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు
సయ్యద్ సాలార్
న్యాయవాది,
డో.నెం.15-7-18,
ఇస్మాయిల్ స్ట్రీట్, ఆర్కె.రావు పేట,
కాకినాడ - 533 001
సెల్ నెం: 99661 73344

కాకినాడ
ది. 09-09-2021

## ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నేను తేది 01-09-2021 దిన సరస్వతి పార్కు రోడ్డు నుండి LIC బిల్డింగ్ వద్ద అంబేద్కర్ సర్కిల్ వద్దకు నా బైక్ పై వెళు తుండగా దారి మధ్యలో నా బ్యాగు నుండి రెండు ఒరిజినల్ దస్తావేజులు అనగా మా తండ్రి గారు రాకుర్తి లేటు సాంబశివరాజు గారు నా పేరున అనగా రాకుర్తి ప్రతాప్ రాజు పేరున వ్రాయించిన 1. రిజిస్టర్ దస్తావేజు నెం.1503/2005 of భీమడోలు S.R.O పశ్చిమ గోదావరి జిల్లా. మరియు నా సోదరుడు రాకుర్తి జగదీశ్‌రాజు పేరున వ్రాయించిన 2. రి॥ దస్తావేజు నెం 1502/2005 of భీమడోలు S.R.O పశ్చిమ గోదావరి జిల్లా. అను ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి.

కావున ఎవరికైనా దొరికిన తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
రాకుర్తి ప్రతాప్‌రాజు
S/o. లేటు సాంబశివరాజు
D.No.9-2-9/2, MIG 1/3
పిఠాపురం కోలనీ,
విజయభాను ప్రెస్ దగ్గర,
విశాఖపట్నం.
సెల్ నెం : 9866622419

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL SENIOR CIVIL JUDGE VISAKHAPATNAM.**
**I A 128/2020 in O.S.1224/2016**

**Between :**
**Surakala Appala Raju**
**And :**
**Duppala Sudakar**

**NOTICE**

**To**
**Duppala Sudakar, S/o.Malleswar Rao**
**D/no. 53-6-19/1, Ward No-10,**
**Maddilapalem, KRM Colony,**
**Near Sivalayam, Visakhapatnam.**

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above case against you and the same stands posted to **16/09/2021** for your appearance, on that day at **10-30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**V.Surya Prakasha Rao**
**Advocate**
**Visakhapatnam**
**Cell : 8328047241**

**IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL FAMILY JUDGE AT VISAKHAPATNAM**
**G.O.P: 1401/2021**
**IN THE MATTER OF GUARDIAN AND WARDS ACT 1890, R/W.7 (1) (G) OF FAMILY COURTS ACT**
**AND**

**In the matter of custody of guardian of Master Narala Bhavesh, S/o.Late Hari Babu, Hindu, aged 10 years, residing at D.No. 43-9-6/1, Main Road, Railway New Colony, Visakhapatnam, Aadhaar Card No.3004 4418 2638.**

**Master Narala Charan Sri Krishna, S/o.Late Hari Babu, Hindu, aged 6 years, residing at D.No.43-9-6/1, Main Road, Railway New Colony, Visakhapatnam, Aadhaar Card No.2215 1089 8648**

**Between:**
**Smt.Nellimarla Lalitha Kumari ... Petitioner**
**And:**
**Nil ... Respondent**

**PUBLIC NOTICE**

Please take notice that the petitioner herein filed the above case praying the Hon'ble Court to appoint her as Guardian to the minor petitioners herein, in this regard the Hon'ble Court was pleased to order notice to the public at large calling objections in appointing her as a guardian to the minor petitioners through this paper notice, and if anybody have objections in appointing her as a guardian to the minor petitioners, shall attend before the Hon'ble court at **10.30A.M on 07-10-2021** either in person or through an Advocate with all your objections and documents, failing which the matter will be decided exparte.

Visakhapatnam
Date: 09-09-2021

**By the order of the Court/-**
**D.K.V.V.S.Ashwani Kumar**
**Advocate**
**D.No: 29-41-12,Opp to District Court**
**Visakhapatnam-20.**

**IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**IA 711/2019 IN OS 165/2010**

Between:
Smt. Dalli Sri Lakshmi ...Petitioner/Plaintiff
And:
Resapu Atchayya Reddy & Others ...Respondents/Defendants

**NOTICE**

**To:**

**1. Smt. Madu Venkata Ravanamma,** W/o Venkata Rao, Hindu, aged 53 Years, House wife, R/o D.No.1-104-7, Flat No.30/8, Near Discovery School, Sector-8, MVP colony, Visakhapatnam-530017. (Daughter of Resapu Late Lakshmana Reddy-D9)

**2. Palikela Sudarshan Reddy,** S/o late Venkateswara Rao, Hindu, aged 55 Years, Business, R/o D.No.52-1-10, Resapuvanipalem, Visakhapatnam-530013. (Husband of Palikela Late Lakshmi Devi-D14)

**3. Bora Swathi,** D/o Sudarshan Reddy, Hindu, aged 22 Years, House wife, R/o D.No.52-1-10, Resapuvanipalem, Visakhapatnam-530013. (Daughter of Palikela Late Lakshmi Devi-D14)

**4. Vakada Swetha,** D/o Sudarshan Reddy, Hindu, aged 20 Years, House wife, Resapuvanipalem, Visakhapatnam-530013. (Daughter of Palikela Late Lakshmi Devi-D14) **... Respondents No.22 to 25**

Please take notice that the petitioner/plaintiff filed the above petition requesting the Hon'ble Court to implead you as the necessary parties to the suit as Legal heirs to Defendants 9 and 14 in the suit. You are hereby informed that you shall attend the Hon'ble court of the XII Additional District Judge, Visakhapatnam **on 16-09-2021 at 10.30 am** sharp either personally or through an advocate to submit your objections if any. Otherwise, the court will pass necessary orders against you and in your absence.

(By order of the Court)

**B.V.RAMANJANEYA RAO**
**Advocate for Petitioner/Plaintiff ,**
**Visakhapatnam-530 016.**

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGEAT : VISAKHAPATNAM**
**I.A.269/2020 in O.S.236/2020**

Between :
Smt. Kakumanu Jaya ...Petitioner/Plaintiff
And
1. Sri Palaparthi Prakash Kumar
2. Smt. Palaparthi Margaret Suguna Suseela
3. Sri Nemani Prudhvi Raj ...Respondents/Defendants

**NOTICE**

To, **Respondent No.3 :**
**Sri Nemani Prudhvi Raj,**
S/o.N.P. Fimons, Christian, aged 55 years,
R/at. D.No.4-65-4, 1 st Floor, 201,
Dwarapu Madhava Gardens,
Lawsons bay Colony,
Visakhapatnam-530017.

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above I.A.against you and the matter stands posted to **16-09-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-09-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**BEVARA SATYANARAYANA**
Advocate
Visakhapatnam,
**Cell: 9440527406.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AND DISTRICT REGISTRAR AT VISAKHAPATNAM**
**DISPUTE No. 55 / 2021**

Between:
Samkshema Chits and Finance Pvt. Ltd ...Disputant
And:
Mylapalli Vijaya Kumar and others ...Opponents

**NOTICE**

TO:
**Opponent – 2 :-**

Rompalli. Gangadhar, S/o Late R. Madhana Mohana Rao, aged 39 years, Working as Chrgeman, employee No.84526, Centre No.027C, Manager, Dry Dock Slipway Department, Naval Dock Yard, Visakhapatnam-05. Residing at MIG.2-238, VUDA Qtrs. Rajiv Nagar, Kurmanna Palem, Duvvada, Visakhapatnam-530046.

Please take notice that the above dispute filed by the disputant against you and other opponents for recovery of the amount of **Rs.5,00,443/-** due under a chit transaction, this dispute stands posted to **30-09-2021** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Honorable Deputy Registrar Of Chits/District Registrar at about **11:00 A.M.** failing which the matter will be decided ex-party in your absence.

**Hearing date: 30-09-2021**

(By order of the Honorable Deputy Registrar of Chits & District Registrar)

**DEPUTY REGISTRAR OF CHITS / DISTRICT REGISTRAR AND ARBITRATOR VISAKHAPATNAM**

PLACE:-Visakhapatnam
DATE : 05-09-2021

**IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE VISAKHAPATNAM.**
**O.S.79/2020**

**Between :**
**Syndicate Bank Rep. by its Authorized Signatory**
**Seethammadhara Branch, Visakhapatnam ...Plaintiff**
**And :**
**Potti Krishna and another ...Defendants**

**NOTICE**

**Defendant No.1**
**To,**
**Potti Krishna**
**S/o.Ramu**
**D.No.5-1-98**
**Jalaripeta**
**Pedawaltair**
**Visakhapatnam- 530 017**

Please take notice that the plaintiff-Bank herein filed the above suit for recovery of an amount of **Rs.2,17,053.55 Ps/-(Rupees Two Lakhs Seventeen Thousand Fifty Three and paise Fifty five only)** approximate with up to date interest to plaintiff Bank with future interest @ 10.75% per annum from 01-09-2019 compounded monthly including interest and penal interest from the date of application till the date of full and final realization. In this regard, the Hon'ble Court has ordered notice to you through this paper publication by way of substituted service; if you have any objections/contentions you are requested to attend before the Hon'ble court at **10.30 a.m on 15-09-2021** either in person or through an Advocate with all your defenses and documents, failing which the matter will be decided exparte.

**sd/-**
**By the order of the court**
**D.K.V.V.S.Ashwani Kumar**
**Advocate**
**29-41-12, Opp to District Court,**
**Visakhapatnam-20**
**Cell No: 9032033945**

Visakhapatnam
Date : 01-09-2021

# త్రిపుర గిరిజన ముఖ్యమంత్రి దశరద్ దేవ్ విగ్రహాన్ని కూల్చడం బీజేపీ ఫాసిస్టు ముకలకు తగదు



పాడేరు : త్రిపుర రాష్ట్రంలో బి.జె.పి గిరిజన ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాల్లో గిరిజనులు భారీ ఎత్తున తరలివడాని జీర్ణించుకోలేక త్రిపుర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమారా యోధుడు, గిరిజన ఉద్యమనేత దశ రద్ దేవ్ విగ్రహాన్ని బి.జె.పి ఫాసిస్టు మూకలు కూల్చడం తగదని, ప్రజాస్వామ్య వాదులు,గిరిజన సంఘాలు ఖండించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందర్ రావు పిలుపునిచ్చారు.పాడేరు సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలో త్రిపుర కీలకమైన ప్రత్యేక హెూదా కలిగి ఉందని,6 షెడ్యూల్డ్ ఏరియా నిబంధనల ప్రకారం త్రిపుర గిరిజన స్వయం పాలన జిల్లా కౌన్సిల్ ని ఏర్పాటు లో ముఖ్యమంత్రి దశరద్ దేవ్ కీలకపాత్ర పోషించారు.100 శాతం అక్షరాస్యత గిరిజనులు త్రిపుర రాష్ట్రంలో సాదించేందుకు కృషి చేసారు. గిరిజనులను బానిసలుగా చూస్తున్న రాజులు, బ్రిటిష్ వారితో పోరాడి, జైల్ జీవితం గడిపిన పోరాట యోధుడు దశరద్ దేవ్ గారు నిర్మించిన త్రిపుర రాష్ట్రంలో హింస ను పెంచి పెద్ద ఎత్తున ప్రోసహాయించడం బి.జె.పి.కి తగదు. రాష్ట్ర ఏర్పాటుకు కీలపాత్ర పోషించిన గిరిజన ఉద్యమ నాయకుడు దశ రద్ దేవ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో త్రిపుర గిరిజనుల పట్ల బి.జె.పి కుటిల వైఖరిని గిరిజనులు అర్థం చేసుకుంటారని,బి.జె.పి విధానాలపై తిరుగుబాటు మొదలైందని,వీటిని దారి మళ్లించడానికి హింస మార్గాన్ని బి.జె.పి ఎంచుకువడం సిగ్గు చేటు ని అన్నారు. గిరిజన తెగల మధ్య,రాష్ట్రల మధ్య ఉన్న వైరుధ్యాలను ఉపయోగించుకొని తగువులు పెట్టిని గిరిజన ప్రజా వ్యతిరేక విధానాలను అమలు కు బి.జె.పి ప్రయత్నం చేస్తోంది. త్రిపుర స్వయం పాలన మండలికి నిధులు కేటాయింపు తగ్గించి, నిర్వీర్యం చేసే కుట్ర తో బి.జె.పి పాలన సాగుతోందని, గిరిజన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన, ప్రశ్నించిన ఓర్వలేక సీపీఎం రాష్ట్ర కార్యాలయంతో పాటు,ప్రతివాది కలామ్ దిన పత్రిక కార్యాలయంపై దాడి చేసి, తగలబెట్టడాని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. త్రిపుర లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీని ఎదోఒక రకంగా బెదిరించి,నోరు మూయించాలని బి.జె.పి చూస్తోంది. ఇటువంటి దాడులకు సిపిఎం పార్టీ భయపడేది లేదని,దాడులు చేసేందుకు బి.జె.పి అధికార దుర్వినియోగపరుస్తుందని, ఇటువంటి పిరికిపందా దాడులను తక్షణమే నిలుపుదల చేయాలని,ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేశ ప్రధాని మోడీకి సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. సమావేశంలో సిపిఎం మండల నాయకులు సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం

# 45 రోజులకు రూ.1.95 కోట్లు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను కోవిడ్ నిబంధనలు పాటిస్తూ గురువారం నిర్వహించారు.గడచిన 45 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.1,95,39,567/-(ఒక్క కోటి, తొంభై ఐదు లక్షల, ముప్పై తొమ్మిది వేల,ఐదు వందల అరవై ఏడు రూపాయలు) రాగా బంగారం 90 గ్రాములు,వెండి1కేజీ 15 గ్రాములు లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్లు అనకాపల్లి ప్రసాద్, బలువు. సత్య శ్రీనివాస్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలకు ఏర్పాట్లు







సింహాచలం: శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలకు ఆలయ వైధికులుఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలు ఈ నెల 16 నుంచి శ్రీస్వామి వారి తిరు పవిత్రోత్సవములు ప్రారంభమై 20వ తేదీన ఏకాంత స్నపనంతో పవిత్ర ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. ఇది పూర్తిగా వైదిక కార్యక్రమని ఈ కాలంలో ఉదయం ఆరాధన తర్వాత విశేషమైన హెూమాలు పూర్ణాహుతి జరుగుతాయి. పవిత్ర అలంకృతుడైన స్వామిని సేవిస్తారు. భక్తులు స్వామి అనగ్రహం పొందుతారని వైదికులు తెలిపారు. ఈ పవిత్రోత్సవాల ఏర్పాట్లను దేవస్థానం ఈఓ సూర్యకళ పర్యవేక్షించారు.

# సచివాలయం మరియు వాలెంటరీ పనితీరు భేష్

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సుందరపు శ్రీనివాస్



పరవాడ : లంకెలపాలెం గ్రామంలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న ప్రజలును వైస్సార్సీపీ నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సుందరపు శ్రీనివాస్ పిలుపుమేరకు సచి వాలయం సిబ్బంది తో గ్రామం లో ప్రతీ చోట తిరిగి ప్రజలకు అవగాహనా కల్పించారు. అదేవిదంగా వాలెంటీర్స్ వ్యవస్థ పునుకొని ప్రతీ ఇంటికి వెళ్లి పరిసరాలును పరిశుభ్రత గా ఉంచాలానీ అన్నారు. ఈ కార్యక్రమంలో 79వార్డు ఇంచార్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సుందరపు అప్పారావు, వెంకటరావు, కర్రీ నర్సింగ్, స్పెషల్ ఆఫీసర్ సింహాచలం, అడ్మిన్ తప్పుపులు, సీఓ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ ఫౌండేషన్ సహకారంతో వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం భీమిలి గంటస్థంభం వద్ద నియోజక వర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు ప్రారంభించారు. కోరాడ రాజబాబు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఏకైక దృక్పధంతో ఏర్పాటయిన నారా లోకేష్ ఫౌండేషన్ ద్వారా మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీని మొదటి కార్యక్రమంగా చేసుకొని ఆరంభించినందుకు ఫౌండేషన్ సభ్యులకు నాయొక్క అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు ఏ అవసరం కోసం అయితే ఎదురుచూస్తున్నారో ముందుగా గుర్తించి అటువంటి సేవలందించి ప్రజల మనసుల్లో సుస్థిరమైన స్థానం సంపా దించాలని ఫౌండేషన్ సభ్యులను కోరారు. మాధవ సేవ కంటే మానవ సేవే గొప్పదని మన పురాణాలు చెబుతున్నాయని, మీ యువత అంతా సేవా మార్గాన్ని ఎంచుకున్నందుకు మీకు ధన్యవాదాలు అని అన్నారు. భీమిలి నియోజకవర్గంలో నారా లోకేష్ ఫౌండేషన్ సభ్యులకు నాయొక్క సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కోరాడ రాజబాబు అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడ గంటా నూకరాజు, 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ, విశాఖ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గోడి అరుణ, 1,2, పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, బడికంతం నీలకంఠం లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు సంతోష్ రాజా, ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూరాడ రవి, ఉపాధ్యక్షులు మణిరెడ్డి, అధికార ప్రతినిధి కొయ్య రమేష్ రెడ్డి, కార్య నిర్వహణ అధికారి కాంతుబోతు సుందర్ సింగ్, అవనాపు రవి, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, తది తరులు పాల్గొన్నారు.

# పోషకాహార మాసోత్సవాలు



విశాఖపట్నం : అర్బన్-1 ప్రాజెక్టు మద్దిల పాలెం సెక్టార్‌లో సీడీపీవో శ్రీలత ఆదేశాలు మేరకు సూపర్‌వైజర్ ఆర్.రాజ్య లక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలకు పోషకాహార మాసోత్సవాలలో భాగంగా వైద్య పరీక్షలు చేయించి, వారు తీసుకోవలిసిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆర్.సుబ్బ లక్ష్మి, ఎస్.మాధవి, లీలావతి, కళావతి, శశికళ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వయోజన విద్యాశాఖ లో అంతులేని అవకతవకలు భీశెట్టి

## ప్రభుత్వం దర్యాప్తు చేయాలి : లోక్‌సత్తా పార్టీ డిమాండ్



విశాఖపట్నం : రాష్ట్ర వయోజన విద్యా శాఖ లో అంతులేని అవకతవకలు కొనసాగు తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన దర్యాప్తు చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని లోక్సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు గురువారం విశాఖపట్నం వి.జే.ఎఫ్. ప్రెస్స్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో 15 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వయోజన విద్యా శాఖ ను ఏర్పాటు చేసి మార్చి31 2018 తో ఈ కార్యక్రమం కి ముగింపు పలికిందని మన రాష్ట్ర లో మాత్రం గడచిన నాలుగు సంవత్సరాలు గా పనిలేని శాఖలో పదోన్నతులు ఇస్తూ కాలక్షేపం చేస్తూ ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారని భీశెట్టి ఆరోపించారు. పనిలేని ఉపాధ్యాయులను ఏపీఓ, ఏడి లుగా,సూపర్ వైజర్లు గా సుమారు 120 మంది కి ఖాళీగా కూర్చో బెట్టి జీతాలు ఇస్తున్నారని పైగా వీరికి అడ్డగోలు ప్రమోషన్లు ఇచ్చి వారికి డబుల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ శాఖను నిర్వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం కి కూడా మస్కా! : ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పడనా లీకన అభియాన్ కార్యక్రమంలో లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కార్యక్రమం నిర్వహించకుండానే నిర్వహించినట్లు నివేదికను తయారు చేసి కేంద్రం కి నివేదిక సమర్పించారని ఇది మరీ విచిత్రంగా కనిపించిందని,విద్యా శాఖ లో ఇన్ని విచిత్రాలు జరుగుతున్నా విద్యా శాఖ మంత్రి గాని సంబంధించిన శాఖ అధికారులు గాని కనీసం స్పందించలేదని ఆరోపించారు.లోక్సత్తాపార్టీ నుండి ఇప్పటికే వివరాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, విద్యా శాఖ మంత్రి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వెంటనే తగిన చర్యలు తీసుకొని ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాలని భీశెట్టి ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.చదువుకున్న వారికి ఉద్యోగం లేక అవస్థలు పడుతుంటే పని లేని వాళ్ళను ప్రభుత్వం పోషించడం సరికాదని అన్నారు, ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వినియోగదారుల ఉద్యమ నేత కాండ్రేగుల వెంకట రమణ, పార్టీ నాయకులు ఎమ్.ఎస్.ఎన్. మూర్తి, నాయుడు వేణుగోపాల్, వడ్డీ హరి గణేష్, పక్కి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన డిఎల్‌పిఓ



అచ్యుతాపురం : మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో జరగుతున్న పారిశుధ్య పనులను డిఎల్‌పిఓ శిరిషారాణి గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా డిఎల్‌పిఓ గ్రామంలో పారిశు ధ్య పనులను మెరుగు పర్చుటకు అద నపు పారిశుధ్య కార్మికులను నియ మించాలని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణకు సూచించారు.

ఈ కార్యక్రమంలో....

ఈఒఆర్ డి లోవరాజు, ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మి రవి, వైసీపీ నాయకులు పోలవరపు పారునాయుడు, సూరాడ ధనరాజు తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ట్రూ ఆప్ విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని ప్లే కార్డులు తో నిరసన



భీమునిపట్నం : ట్రూ ఆప్ విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భీమిలి మండలం బోడ మెట్ట పాలెం గ్రామంలో యువకులు విద్యార్థులు ప్లే కార్డులు పట్టుకుని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ఉన్న ట్రూ ఆప విద్యుత్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని ఇది రైతుల పై భారం వేయడం అన్యాయమని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో యువకులు విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

విజయనగరం : రైతులు ఎరువులకు ఇబ్బందులు పడకుండా ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జేసీ కిశోర్‌కుమార్‌తో కలసి ఏడీఏ, ఏవోలతో విత్తనాలు, ఎరువులు, ఈ-పంట నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాలు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా కేంద్రాలపై సమీక్షించారు.

# యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో ప్రతిభ చూపండి

**- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగండి**
**- వర్సిటీ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తాము**
**- ఈక్వల్ ఆపర్చునిటీస్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహణ**






విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో రాష్ట్ర విద్యార్థులు ప్రతిభ చూపాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ,ఏయూలోని ఈక్వల్ ఆపర్చునుటీస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ సర్వీసు పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ అవగాహన సదస్సును నిర్వహించాయి. సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎంతో క్లిష్టమైన పరీక్షగా సివిల్స్ ఎంపిక విధానం నిలుస్తుందన్నారు. దీనిని సాధించడానికి నిర్ధిష్ట ప్రణాళిక, సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. విశ్వవిద్యాలయంలో నిపుణులైన ఆచార్యులు సూచనలు, బోధన సహకారం విద్యార్థులకు అందిస్తామన్నారు. వర్సిటీ పరంగా ఏపి స్టడీసర్కిల్ నిర్వహించే శిక్షణ తరగతులకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఎంపికైన విద్యార్థులు వర్సిటీ గ్రంథాలయాన్ని, మేధో వనరులను పూర్తిస్థాయిలో వినియోగంచుకోవాలని సూచించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను స్థిరపచుకుని వాటిని సాధించే దిశగా పనిచేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సరసన ఏయూను నిలపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారన్నారు.

ఉత్తరాంధ్ర విద్యార్థులు కష్టపడే తత్వం కలిగి ఉంటారని, వీరిని తగిన మార్గదర్శకం లభిస్తే మెరుగైన ప్రతిభ చూపుతారన్నారు. చదువుకునే సమయంలోనే ముఖ్యమైన అంశాలతో నోట్స్ తయారు చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలను మిళితం చేస్తూ బ్లెండెడ్ విధానంలో తరగతులను నిర్వహించాలని ఏపి స్టడీ సర్కిల్ అధికారులకు వీసీ సూచించారు.

ఏపిస్టడీ సర్కిల్ డైరెక్టర్ విశ్రాంత ఐఏఎస్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేధో సంపదను ఉపయుక్తంగా మార్చుకోవడం ఎంతో అవసరమన్నారు. నిత్యం నిర్ధిష్ట సమయం అధ్యయనానికి వెచ్చించడం, కష్టపడే మనస్తత్వం కలిగి ఉండాలని సూచించారు. పరీక్ష విధానం, మూల్యాంకనం, అర్హత మార్కులు వంటి వివరాలు వివరించారు. దేశ వ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు 10లక్షల మంది హాజరవగా వీరినుంచి రెండో దశకు కేవలం 1.2 లక్షల మంది వరకు అర్హత సాధిస్తారని, వీరిలో 2-3 వేల మంది మాత్రమే మౌఖిక పరీక్షలకు ఎంపిక కావడం వీరినుంచి తుది దశలో వెయ్యి మంది వరకు ఎంపిక అవుతారని తెలిపారు. ఏపిఎస్‌డబ్ల్యూడి సంయుక్త సంచాలకులు డి.వి రమణ మూర్తి మాట్లాడుతూ ఏపి స్టడీ సర్కిల్ అందించే ఉచిత శిక్షణ తరగుతలకు ప్రవేశ పరీక్ష ఈ నెల 27వ తేదీన జరుగుతుందన్నారు. పరీక్షలకు హాజరు కాదలచిన విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోగా తమ దరఖాస్తులను జ్ఞానభూమి పోర్టల్ www.jnanabhumi. ap.gov.in నందు అప్‌లోడ్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

ఏయూలోని ఈక్వల్ ఆపర్చునిటీస్ సెల్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు చెందిన ప్రతీ విద్యార్థికి అవకాశాలను చేరువ చేసే దివగా పనిచేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే యూపీఎస్సీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులుగా నిలవడానికి ఏపి స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంల ఏయూ పాలక మండలి సభ్యురాలు, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య టి.హరనాథ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భీల భూములపై గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు కీలకం

***- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు***
***- సోంపేట బీల భూములపై మంత్రి తో చర్చించన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ - చిత్తడి నేలలు ఆ ప్రాంత ప్రజల జీవనాధారం***



పలాస : సోంపేట బీల భూములపై గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు కీలకం అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఇటీవల బీల భూములపై పలు రకాల కథనాలు వస్తున్న తరుణంలో గురువారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును బీల భూముల కోసం వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోంపేట బీల భూములు చిత్తడి నేలలు కావడంతో వాటిని పరిరక్షించు కోవడం కోసం పోరాటాలు చేసి గత ప్రభుత్వాల హయాంలో సోంపేట బీల ఉద్యమంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు గుర్తు చేశారు. బీల భూముల విషయంలో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు కీలకమైనదని అన్నారు. వాస్తవాలను పూర్తి స్థాయిలో దర్యాప్తు అనంతరం ఆయా ప్రాంతాల ప్రజల జీవన విదనంలో వారి మనో భావాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. సోంపేట బీల ఉద్యమం సంవత్సరాలుగా కొనసాగిందని ప్రజల భావోద్వేగాల మద్య కాకుండా బతుకు పోరాటం దిశగా కొనసాగిన ఉద్యమం బీల ఉద్యమం అని మంత్రి కలెక్టర్ కి తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఎన్నో జీవరాశులకు జీవావరణ ప్రాంతం బీల ప్రాంతం అని అన్నారు. ఎంతో సున్నితమైన విషయం కావడంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు కోసం వేచి చూడాల్సి వస్తోందని చెప్పారు. అందరికి ఆమోదయోగ్యమైన పరిస్థితులు నెలకొనెలా తీర్పు వెలువడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లారస్ లాబ్స్ సౌజన్యంతో మట్టివినాయక విగ్రహలు పంపిణీ

## పైల శ్రీనువాస్ చేతులు మీదగా విగ్రహలు పంపిణీ



పరవాడ : పరవాడ గ్రామంలో లారస్ లాబ్స్ సౌజన్యంతో పరవాడ బొంకుల దిబ్బ స్టేజ్ వద్ద రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ లారస్ లాబ్స్ సేవలు అభినందనీయమనీ అన్నారు.

వినాయక చవితి అందరికీ తొలి పండుగ అని, మట్టి వినాయక ప్రతిమలను పూజించడం మంచిదని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనాలతో తయారుచేసిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుంది అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే ఈ సమయంలో రంగు ప్రతిమల వల్ల రసాయనక కారకాలతో చెరువులు కలుషితం అవుతాయన్నారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించడం వల్ల పర్యావరణానికి మరియు భక్తి పూర్వకంగా శ్రేయస్కరమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పరవాడ 2 వ వార్డ్ మెంబెర్ వర్రీ లక్ష్మి, పైల పైడం నాయుడు, గండి వాసు, వర్రీ నుకేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పర్యవరణాన్ని పరి రక్షణ అందరి బాధ్యత ..



51వ వార్డులో ... పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కెకె .రాజు పెర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ సహకారంతో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో వైసీపీ వార్డు కార్యలయం ప్రాంగణంలో గురువారం మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేపట్టారు. కార్యక్రమానికి ముక్య అతిధిగా హాజరైన కెకె.రాజు స్థానిక ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసారు .ఈసందర్బంగా కెకె.రాజు మాట్లడుతూ మట్టి గణపతి విగ్రహాలను ఎవరి ఇళ్లల్లో వారే నీటిలో నిమజ్జనం చేసుకోవాలి కోరారు కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, మెట్ట దమయంతి, పి.చంద్రశేఖర్, శరత్ బాబు, వై వరలక్ష్మి, నగర ప్రచార కమిటీ అధికార ప్రతినిధి రాము సీపాన, శ్యామ్, బాను,భాస్కర్, గణేష్, రంజిత్, రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మధవధార : మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామంటూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పిలుపునిచ్చారు. ఈమేరకు జీవీఎంసీ 50వార్డు పరిధి కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కెకె .రాజు స్థానిక ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 50వార్డు అధ్యక్షురాలు పి.సునీత, పైడి శ్రీను,భగాతి విజయ్, కృష్ణారావుమాస్టారు, యస్.రాము, ఎం.లక్ష్మీ,మాలతి, పి.చంద్రశేఖర్ రెడ్డి,సబ్బవరపు శ్రీను,ఢిల్లీరావు, చంద్రశేఖర్,సోని, దమయంతి, శరత్,50,51 వార్డుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలి

## జివియంసి 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు




విశాఖపట్నం : పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని, రసాయనాలు మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు.గురువారం అయన కార్యాలయంలో వార్డు ప్రజలకు,కార్యకర్తలకు పసుపు, కుంకుమ మట్టి తో చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించాలని కోరారు.

అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, నీలబాబు, విజయ, జానకి, ఉమ, వాణి, శంకర్, వెంకటి, శ్రీదేవి, ఉష పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన వేలీ స్కూల్ యాజమాన్యం

## - సర్వీస్ లో టీచర్ లను కాదని కొత్త నోటిఫికేషన్




విశాఖపట్నం : ప్రభుత్వ రంగ సంస్థలే నిబంధనలను తుంగలో తొక్కితె ఇంక ఎవరికి చెప్పుకోవాలి, న్యాయం ఎక్కడ జరుగుతుంది. సర్వీస్ లో ఉన్న టీచర్లను తొలగించరాదనే ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ జీవో అమలు చేయాల్సిన ఉన్నతాధికారులే నిబంధనలు పాటించకపోతే ఇంక బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. వివరాల్లోకి వెళితే జిల్లా కలెక్టర్ చైర్మన్ వ్యవహరిస్తున్న వ్యాలీ స్కూల్లో అడక్ ఉపాధ్యాయుల (adoc teacher) పరిస్థితి దయనీయంగా ఉంది. కేవలం ఎక్కువ జీతాలు ఇవ్వాల్సి వస్తుందని సర్వీసులో ఉన్న టీచర్లను తొలగించి కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల వ్యాలీ స్కూల్ టీచర్ లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది కాలంగా వీరు యాజమాన్యం దృష్టికి ఈ సమస్య ను తీసుకు వెళ్ళినా కనీసం స్పందించలేదు సరికదా ఇప్పుడు వారిని పూర్తిగా తప్పించి కొత్తవారిని నియమించడానికి నోటిఫికేషన్ రావడంతో బాధిత ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు. ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి విద్యావంతులుగా ,ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన విశాఖ వేలి స్కూల్ లో టీచర్ ల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా ఉంది. ఏడాది కాలంగా జీతభత్యాలు ఇవ్వకుండా వీర్ని గాల్లో ఉంచి ,తిరిగి తీసుకుంటామని మభ్యపెట్టి ఇప్పుడు వీరిని పూర్తిగా తప్పించేందుకు కొత్త నోటిఫికేషన్ విడుదల చేసారు.ఇది ఎంత వరకు సమంజసమని వీరు ప్రశ్నిస్తున్నారు. యాజమాన్యం తిరిగి తమని తీసుకుంటామని చెబుతూ రావడం తో వేరే స్కూల్లో కూడా చేరకుండా ఎదురు చూస్తున్నామని వీరు వాపోతున్నారు. తమపై ఆధారపడ్డ కుటుంబం కూడా పడరాని పాట్లు పడుతున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు. కొన్ని నెలలుగా జీతాలు లేక ఉద్యోగ భద్రత కరువై మానసికంగా కృగిపోతున్నమని ఇటీవల కలెక్టర్ ను కలిసి తన బాధను వ్యక్తం చేశారు. మీకు న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు . ఈలోగా కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. కొన్ని సంవత్సరాలుగా అడ్ హక్ టీచర్ లుగా అతి తక్కువ జీతానికి తాము అందించిన సేవలను మరచిపోయి , తమను కాదని కొత్త వారిని నియమించడం సరికాదని, దీనిపై స్కూల్ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ గారు విచారణ జరిపించి తమకు న్యాయం చేయవలసిందిగా విశాఖ వాలీ అడ్ హక్ టీచర్లు అందరూ కోరుతున్నారు.

# బర్మా కాలనీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

## ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు



కంచరపాలెం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 49 వార్డు బర్మా కాలనీలో కొన్ని నిర్మాణాలు విరిగి పడిపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనే విషయం తెలుసుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు గురువారం ఆ ప్రాంతంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఈ కాలనీలో గతంలో రాజ్యసభ వి.విజయ సాయిరెడ్డి పర్యటించినప్పుడు ఇల్లు మరమ్మత్తులు చేసుకు నేందుకు గాను ప్రతి ప్లాటుకు కొంత నగదు మంజూరు చేసే విధంగా ప్రణాళిక చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రణాళిక త్వరలోనే అమల య్యేలా చూస్తాం అని అన్నారు. అలాగే ప్రభుత్వం తరపున అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రజలు కూడా ఈ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకుని మరుగు నీరు, వర్షపు నీరు శుభ్రంగా ప్రవహించే విదంగా సహకరించాలని అన్నారు. కల్వర్టు లలో చెత్తను వేయకుండా శుభ్ర పరచుకోవాలని సూచించారు .దింతో అందరు ఆరోగ్యంగా వుండటంతో పాటు మరికొంత కాలం ఈ ఇల్లులకు ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో 49వార్డు నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం

**- మేయర్ హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ జి.సృజన**



విశాఖపట్నం : మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం చేయాలని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం కమిషనర్ డాక్టర్ జి. సృజనతో కలసి చేపట్టారు. ఈ సందర్భంగా విచ్చేసిన పాత్రికేయులతో మేయర్, కమిషనర్ నగర ప్రజలకు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ మాట్లాడుతూ కోవిడ్ నియమ నిబంధనలు పాటించి, తొలి పండుగ, విఘ్నములకు అధిపతి అయిన వినాయక చవితిని ప్రజలు వారి వారి ఇంటి వద్ద మట్టితో చేసిన ప్రతిమలను ఉపయోగించి జరుపుకోవాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు, విప్స్ కో, రాంకీ, దివీస్ స్వచ్ఛంద సంస్థలు వారు పర్యావరణ పరిరక్షణకు జివిఎంసికి తోడ్పాటు అందిస్తున్నారని, అంతేకాకుండా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నారని, జివిఎంసి పరిధిలోని ప్రతీ వార్డు కార్పొరేటర్లకు 100 మట్టి వినాయక ప్రతిమలను వార్డులోని పేదలకు పంపిణీ చేయ నిమిత్తము ఇస్తున్నామన్నారు. ప్రజారోగ్య విభాగాలను, కాలుష్య నివారణకు ఐ.ఇ.సి. కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుటకు కృషి చేయాలని తెలియజేశారు. భారత సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే ప్రాధాన్యత ఉందని, మన పండుగల లక్ష్యం కూడా అదేనని, వినాయక చవితి దేశం మొత్తం జరుపుకుంటారు అన్నారు. పండుగలను సాంప్రదాయాల పరిరక్షణతో పాటు, సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. మనం సునిశితంగా పరిశీలిస్తే ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంది. నేల-నీరు-చెట్టు-పుట్ట తదితర ప్రకృతి శక్తులను మనం ఆరాధిస్తాం. ఇది మన సంస్కృతి. కాబట్టి, వినాయక చవితి ఉత్సవాలలో కాలుష్యానికి కారణం అయ్యే వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాల వలన ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని, ఇంత చిన్న విషయాన్ని మనం అర్థం చేసుకుంటే చాలు మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం తీసుకోవచ్చు.అందుకు మనవంతుగా పర్యావరణ పరిరక్షణ కొరకు సాంప్రదాయంగా మన వినాయక చవితిని ఎంతో సంతోషంగా ఇళ్లలో మట్టి ప్రతిమలను పూజించి, ఇంటివద్దే నిమజ్జనం చేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు సాధిక్, ఎ.పి.పి.సి.బి.జాయింట్ చీఫ్ పర్యవేక్షక ఇంజినీరు టి. రవీంద్ర రెడ్డి, ఇతర అధికారులు, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






విద్యా బోధనను ఆసక్తికరంగా మార్చి పిల్లలు మర్చిపోలేని విధంగా పాఠాలు చెబుతున్న వైజాగ్, శివాజిపాలెం జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ టీచర్ ఉమా గాంధీ కి అభినందనలు. ఆటలు, పాటలు, డ్రాయింగ్స్, ముగ్గులతో చదువు పట్ల పిల్లల్లో అభిరుచి పెంచేందుకు ఆమె చేస్తున్న కృషి ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తుంది.

**- విజయసాయి రెడ్డి ఎంపీ (రాజ్యసభ)**


# రైతు బజార్ లో స్టాల్స్ పై న్యాయం చేయండి

**- కె.కె రాజుకి వినతిపత్రం సమర్పించిన దివ్యాంగులు మరియు డ్వాక్రా మహిళలు**



సీతమ్మధార : విశాఖ నగరంలో ఉన్న రైతు బజారులో దివ్యాంగులకు మరియు డ్వాక్రా మహిళలకు గతంలో కేటాయించిన స్టాల్స్ రొటేషన్ పద్ధతిలో కొత్తవారికి కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా నేపథ్యంలో వారు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగింది. అయితే దివ్యాంగులు,డ్వాక్రా మహిళలకు ఇప్పటికిప్పుడు స్టాల్స్ విడిచి వెళ్తే వారి జీవనోపాధికి ఇబ్బంది. జరుగుతుందని కావున మాకు న్యాయం చేయాలని కోరుతూ నగరంలో రైతు బజారులో స్టాల్స్ కలిగిన దివ్యాంగులు, డ్వాక్రా మహిళలకు అందరూ కలిసి గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు మరియు జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి అర్హులైన వారికి న్యాయం జరిగే విధంగా తప్పక చూస్తానని అయితే ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలి తప్ప మీరు బినామీలకు ఇవ్వకూడదని ఆయన సూచించారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ సీఎం కృష్ణదాస్



నరసన్నపేట: అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకునే సిద్ధి వినాయక చతుర్థి సందర్భంగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఇలాంటి పర్వ దినాలను పండగలుగా ఆచరించుకోవడం మనఔన్నత్యానికి నిదర్శన మన్నారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా పండగను సంతోషకరమైన, సురక్షితమైన వాతావరణం మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. ఈ ఏడాది కూడా ఆ గణేషుని కృపతో ప్రతి ఒక్కరూ తమ కార్యసాధనలో ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలని కృష్ణదాస్ ఆకాంక్షించారు.




## మట్టి వినాయకుడిని పూజిద్దాం...

# పర్యావరణాన్ని కాపాడుదాం


**- 14వ వార్డు లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు**



సీతమ్మధార : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తెలియజేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు ఆదేశాల మేరకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు సుమారు 500 పైచిలుకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ ఆది దేవుని అంశంలో జన్మించిన వినాయకుడు ప్రప్రథమంగా పూజలందుకొంటున్నాడని, పూర్వకాలంలో మట్టి బొమ్మలతోనే ఘనంగా పూజలు నిర్వహించే వారిని, నేటి తరం యువత విగ్రహాలకు కెమికల్స్ తో కూడిన రంగులు వేసి పర్యావరణ పరిరక్షణకు విఘాతం కల్పిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాన్ని పూజించి వినాయకుని ఆశీస్సులు అందుకుంటారని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబాల రాజేష్ కుమార్, సీనియర్ నాయకుడు తిరుపతి రాజు (వాసు) పాండ్రంగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సత్వ నేచురల్స్ ఆధ్వర్యంలో

# ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ



సీతమ్మధార : ఎమ్ఎమ్టిసి కాలనీ లో ఉన్న సత్వ నేచురల్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు మరియు ఖాతాదారులకు ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్వ నేచురల్స్ నిర్వాహకులు వి.లక్ష్మి తేజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టి తో చేసిన వినాయకుని ప్రతిమ తో పూజ నిర్వహించుకోవడం ద్వార ఆ గణపతి పూజ అనంతరం నిమజ్జనం చేసినప్పుడు ఆ మట్టి భూమిలో కలిసి పోవడంతో పాటు పర్యావరణానికి ఎటువంటి హానీ జరగదని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలుతో పూజ చేయాలని ఉద్దేశంతో ఈ మట్టి గణపతి ప్రతిమ లను ఉచితంగా ఇచ్చే కార్య క్రమాన్ని మేము చేపట్టడం జరిగిందని అన్నారు.

# జర్నలిస్టుల సేవలు నిరుపమానం

- రెండు లక్షలు మొక్కలతో గ్రీన్ విశాఖ
- వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



సీతమ్మదార : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ప్రశంసనీయమని, వారు అందిస్తున్న సేవలు నిరుపమానమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు.

సీతమ్మ దార వైజాగ్ జర్నలిస్టు ఫోరం విజేఎఫ్ వినోదవేదిక నార్ల వెంకటేశ్వరరావు భవన్ లో జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలు, వ్రత కల్ప పుస్తకాలు, అందమైన పూల మొక్కలు మేయర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు చూపిస్తున్న అసాధారణమైన సేవలు అత్యంత అభినందనీయమన్నారు, పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని, అందులో భాగంగానే మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తుండడం కూడా ప్రశంసనీయ మన్నారు, గ్రీన్ విశాఖ.. హరిత నగరం లక్ష్యంగా నగరంలో రెండు లక్షల మొక్కలు దశల వారీగా నాటేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు మేయర్ చెప్పారు,, గౌరవ అతిథులుగా హాజరైన నెడ్ క్యాప్ ఛైర్మన్ కే కే రాజు, జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యానీ శ్రీధర్ లు మాట్లాడుతూ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం తమ సభ్యులు కు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు, అన్ని పండుగలు క్రమం తప్పకుండా నిర్వహించుకోవడం తో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫోరమ్ సేవలను వీరు కొనియాడారు, జర్నలిస్టులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

మరో అతిథి సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ ఆచార్య జీఎస్ఎన్ రాజు, బ్రహ్మకుమారీ స్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ప్రతినిధి బి.కే.రామేశ్వరి లు మాట్లాడుతూ నిరంతరం జర్నలిస్టుల కార్యక్రమాల్లో పాల్గొనడము ఆనందంగా ఉందన్నారు.. ప్రతి ఏటా వినాయక చవితి పండుగ తో పాటు దసరా. దీపావళి పండుగలు కూడా వైజాగ్ జర్నలిస్ట్ లఫోరమ్ క్రమం తప్పకుండా నిర్వహిస్తుందని ఫోరమ్ పాలక వర్గం సేవలను కొనియాడారు

కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు ఎస్ దుర్గారావు లు మాట్లాడుతూజర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ పాలకవర్గం కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్ష. కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు ఎస్ దుర్గారావులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే అన్ని పండుగలు నిర్వహించడంతో పాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విద్య, వైద్యానికి కూడా తమ పాలకవర్గం పెద్ద పీట వేసింది అన్నారు.. త్వరలో సీతమ్మ దార నార్ల వెంకటేశ్వర భవనం ఆధునికీకరణ పనులు, ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు వీరు చెప్పారు.

ఫోరమ్ ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రదర్శించినపలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి, అనంతరం సభ్యులందరికీ మట్టి వినాయక విగ్రహాలు వ్రతకల్పం పుస్తకాలు పూల పండ్లు మొక్కలను అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాధిక్, వైసీపీ నాయకుడు నవీన్ రెడ్డి, స్వాతి ప్రమోటర్స్ సహాయ డైరక్టర్ ఎం ఎస్ ఎన్ రాజు ఫోరమ్ ఉపాధ్యక్షులు నానాజీ. జాయింట్ డైరెక్టర్ దాడి రవి కుమార్, కార్య వర్గ సభ్యులు ఎం ఎస్ ఆర్ ప్రసాద్, ఇరోతు ఈశ్వర్ రావు, శేఖర్ మంత్రి, గిరి బాబు, తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com